క్లుప్తంగా

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో గురువారం కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్ ప్రారంభించారు. డీసీసీ అధ్యక్షురాలు సురేఖ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

జన్నారం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం మంజూరైంది. ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ మండల కేంద్రంలో గురువారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, ఎంపీటీసీ రియాజొద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్, రాజేష్‌యాదవ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగాధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సతీశ్‌కుమార్, నాయకులు జనార్దన్, శ్రీనివాస్‌గౌడ్, రవి తదతరులు పాల్గొన్నారు.

హాజీపూర్ ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



నరేశ్‌కుమార్

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): హాజీపూర్ ఎస్సైగా జర్తి నరేశ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలానికి చెందిన ఈయన గోదావరిఖని వన్‌టౌన్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడారు. శాంతి, భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని అన్నారు.

'బండి' దిష్టిబొమ్మ దహనం



దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తాండూర్: పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ చేశారని ఆరోపిస్తూ గురువారం తాండూర్ మండల కేంద్రం ఐబీ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేయడానికి బండి సంజయ్ పేపర్ లీకేజీ కుట్రపన్నారని అన్నారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ దత్తుమూర్తి, ఎంపీటీసీలు సిరంగి శంకర్, మొగిలి శంకర్, మండల కోఆప్షన్ సభ్యుడు రహమత్, సర్పంచ్ కల్వల క్రిష్టఫర్, నాయకులు సాగర్, చందు, విజయ్, పోశం పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మి, నాయకులు ఎస్‌కే కరీం, దుర్గం రాంచందర్, మల్లేశ్, రాజన్న, బుగ్గ రాజు, లంక లక్ష్మణ్, పోశం ఉన్నారు.

ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జన్నారం: స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ రెండో భాగంలో ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకోవాలని జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ సమన్వయకర్త రాజేందర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచులు, కార్యదర్శులు, క్షేత్రసహాయకులు, బీవోపీలతో నిర్వహించే మూడురోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి దశలో బహిరంగ మల విసర్జనరహిత గ్రామాలుగా, తర్వాత ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చేయాల్సిన అంశాలు, విధానాలను వారికి వివరించారు. ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో రమేశ్, ఏపీవో రవీందర్, ట్రైనర్ మల్లేశ్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

పాతమంచిర్యాల: హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జన్మభూమినగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారి వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. జిల్లా కోకన్వీనర్ సంగం లక్ష్మణ్, నాయకులు వడ్డేపల్లి మనోహర్, ఆరెందుల రాజేశం, సమ్ము రాజన్న, ఇన్నారం కిరణ్, కంచర్ల కొమురయ్య పాల్గొన్నారు.



నెన్నెల: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు



పాత మంచిర్యాల సాయిబాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

ఘనంగా హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. పలుచోట్ల హనుమాన్ విగ్రహాన్ని శోభాయాత్రలో దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు. విశ్వనాథ స్వామి దేవస్థానంలో అంజనేయ ఆలయంలో తమలాపాకులతో హనుమాన్‌కి అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. పాత మంచిర్యాల సాయిబాబా టెంపుల్‌లో హనుమాన్, సాయిబాబాను మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ దర్శించుకున్నారు. ఆలయాల వద్ద అన్నదానం చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్



విశ్వనాథ దేవస్థానంలో..



అలంకరణలో హనుమాన్



భీమారంలో..



చెన్నూర్‌లోని అభయాంజనేయ ఆలయంలో..



మంచిర్యాలరూరల్: కర్ణమామిడిలో..



భీమిని: కన్నెపల్లిలో హన్మాన్ భక్తులు



చెన్నూర్ మండలం ఒత్కులపల్లిలో..



దండేపల్లిలో..



జన్నారం: యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీరాంపూర్ జీఎం బి.సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ కార్యాలయంలో నూతన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉత్పత్తి లక్ష్యాలపై గనుల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తికయ్యే ఖర్చు తగ్గించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏరియా ఇన్‌చార్జి ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏజెంట్ ఏవీ రెడ్డి, ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్‌ఖాదీర్, ఆర్కే 6 ఇన్‌చార్జి మేనేజర్ కె.శ్రీనివాస్, డీజీఎం చిరంజీవులు(ఐఈడీ), ఇన్‌చార్జి రక్షణాధికారి కె.వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రూప్ ఇంజినీర్ వీరన్న పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జీఎం సంజీవరెడ్డి


రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను త్వరగా సెటిల్ చేయాలి

రిటైర్డ్ అయిన ఉద్యోగుల టర్మినల్ బెనిఫిట్స్‌ను త్వరగా సెటిల్ చేయాలని శ్రీరాంపూర్ జీఎం బి.సంజీవరెడ్డి తెలిపారు. గురువారం తన చాంబర్‌లో ఏరియాలోని అన్ని గనుల, డిపార్టుమెంట్ల సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే త్వరగా పరిష్కరించాలన్నారు. డీజీఎం(పర్సనల్) అరవిందరావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్‌తోపాటు రాజేశ్, ఎస్వీ రాజేశ్వర్‌రావు, దేవేందర్‌రెడ్డి, కాంతారావు, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఘనంగా రణదివే వర్ధంతి

శ్రీరాంపూర్: సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బీటీ రణదివే 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీరాంపూర్ ఓసీపీ, నర్సరీల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రణదివే చిత్రపటానికి ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. రంజిత్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. రణదివే దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. తన జీవితాన్ని కార్మికోద్యమంలో గడిపారన్నారు. నాయకులు దూలం శ్రీనివాస్, కుమారి, లక్ష్మీ, శివ, సురేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, ఐబీ చౌరస్తా, సీఐటీయూ కార్యాలయంలో రణదివే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస ప్రకాశ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రేంకుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్, నాయకులు నరేశ్, రేవంత్, పోసమ్మ పాల్గొన్నారు.



పూలమాల వేస్తున్న నాయకులు

బీజేపీ ఆవిర్భావ వేడుకలు

చెన్నూర్: జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చెన్నూర్‌లోని గ్రంథాలయం సమీపంలో బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఎగరవేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ కోకన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్, పెండ్యాల శ్రీకాంత్, కొంపల్లి బానేశ్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని బీజేపీ నాయకులు పార్టీ జెండాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర నాయకుడు తమ్మినీడి శ్రీనివాస్, మండల నాయకులు హరిగోపాల్, కిషన్, బొప్పు సతీశ్, వేముల మధు, రమేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

దండేపల్లి/జన్నారం: దండేపల్లి బస్టాండ్ వద్ద మండల అధ్యక్షుడు రాజయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. నాయకులు రవీందర్, కార్తీక్, మల్లేశ్, సురేందర్, భీమయ్య, గురువయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాజు, భీమేష్ పాల్గొన్నారు. జన్నారంలో మండల అధ్యక్షుడు గోలిచంద్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరినాయక్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు తిరుపతి, నాయకులు మహేష్, ప్రవీణ్, శంకరయ్య, గోపాల్, సూర్యం, వీరాచారి, చిట్టిబాబు ఉన్నారు.

వేమనపల్లి: స్థానిక బస్టాండ్ వద్ద మండల ప్రధాన కార్యదర్శి గణపురం సంతోష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెంకటన్న, అంజి పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గ్రామాల్లో బీజేపీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, నాయకులు వెంకటరెడ్డి, బూర్ల అజయ్, బూత్ అధ్యక్షుడు బత్తిని స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నూర్‌లో జెండా ఎగరవేస్తున్న నాయకులు

తాండూర్: మండలకేంద్రంలో, మోడినగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్గం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మందమర్రిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేశ్, పాన్నారంలో మండల అధ్యక్షుడు నర్సింగ్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. డీవీ దీక్షితులు, దుర్గరాజ్, తిరుపతి, శ్రీనివాస్, కిరణ్, సంపత్, వెంకటేశ్, పెంచాల రంజిత్ ఉన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. నాయకులు మహంకాళి శ్రీనివాస్, ఆరుముళ్ల పోషం, సంగ రవి, వేముల అశోక్, కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉపాధి పనులు పరిశీలన

కోటపల్లి: పార్‌పల్లిలో ఉపాధి పనులను ఎంపీడీవో భాస్కర్ గురువారం పరిశీలించారు. అనంతరం కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. సర్పంచ్ వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

జన్నారం: వేసవిలో అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మిషన్ భగీరథ డీఈ వెంకటేశం అన్నారు. కవ్వాల్‌లో గురువారం మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి పైప్ కనెక్షన్లు చేయించారు. భగీరథ ఏఈ శ్రావ్య, సర్పంచ్ లక్ష్మి, గ్రామపెద్దలు కాలిదాం, తిరుపతిగౌడ్ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో కూరగాయల మార్కెట్ వద్ద ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఏఎస్సై లలిత ప్రారంభించారు. చైర్మన్ లత జెట్టి, హేమలత, పద్మలత పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ మానస సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. శ్వాస, హృదయ స్పందన ఆగిపోయినప్పుడు తక్షణమే సీపీఆర్ చికిత్స చేస్తే మనిషి బతికే అవకాశముంటుందని అన్నారు. సీపీఆర్ ఎలా చేయాలనే విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

తాండూర్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యుడు కుమారస్వామి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో నందకుమార్ ఉన్నారు.

నర్సరీలను నిత్యం పర్యవేక్షించాలి

కాసిపేట: గ్రామ పంచాయతీల్లోని నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను నిత్యం పర్యవేక్షించాలని ఎంపీడీవో ఎంఏ అలీం సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీవో నాగరాజు తదితరులు ఉన్నారు.

టీబీజీకేఎస్‌తోనే సమస్యలు పరిష్కారం

కాసిపేట: టీబీజీకేఎస్‌తోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. కాసిపేట2 గనిపై ఏర్పాటు చేసిన గేటుమీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాసిపేట2 గని కార్మికులకు ప్రమోషన్‌లు రావడం, అంతర్గత రోడ్లు పూర్తి చేయడం, బ్యాంక్ హెడ్ షెడ్, టబ్ రిపేర్ షెడ్ పనులు త్వరలో పూర్తవుతాయన్నారు.

నిత్యావసరాలు అందజేత

కోటపల్లి: పంగిడిసోమారానికి చెందిన మంచాల పోచం అనారోగ్యంతో మృతిచెందడంతో ఐదుగురు ఆడపిల్లల అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ డైట్ 2004-06 ఛాత్రోపాధ్యాయ మిత్రబృందం, కళాశాల గురువులు రూ.10వేలతో మూడు నెలలకు సరిపడా నిత్యావసరాలను గురువారం వారికి అందజేశారు. హెచ్ఎం బుచ్చన్న, సర్పంచ్ తులసీ, కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

హృదయ శ్వాసకోశ పునర్జీవంపై శిక్షణ

వేమనపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో హృదయ శ్వాసకోశ పునర్జీవంపై లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి రాజేశ్ మాట్లాడుతూ ఆకస్మాత్తుగా ఎవరైన వ్యక్తి పడిపోతే 108కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ప్రథమ చికిత్స చేసి సీపీఆర్ చేయాలన్నారు. ఎంపీడీవో లక్ష్మయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీవో బాపురావు, ఏపీవో సత్యప్రసాద్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నెన్నెల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో నెన్నెలలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ బెల్లంపల్లి సీనియర్ నాయకుడు కొయ్యల ఏమాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలిగా ఉన్న కవితతోపాటు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కేసు పక్కదారి పట్టించడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం సరికాదన్నారు. సంజయ్‌ను విడుదల చేయకుంటే జరగబోయే పరిణామాలకు కేసీఆర్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. పార్టీ మండల అధ్యక్షుడు శైలేందర్‌సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవరెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్‌యాదవ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సాయికుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



నెన్నెలలో దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

'ఇంటింటికీ సీపీఐ' విజయవంతం చేయండి

జన్నారం: బీజేపీకి హటావో, దేశ్‌కీ బచావోలో భాగంగా ఈనెల 14 నుంచి వచ్చే నెల 14 వరకు నిర్వహించే ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఖలిందర్‌ఖాన్ కోరారు. ఇందుకు సంబంధించిన ప్రచార గోడ పోస్టర్‌ను మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించుతామన్నారు. మండల కార్యదర్శి తిరుపతి, మండల కన్వీనర్ మామిడి విజయ్, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, నాయకులు ప్రశాంత్, నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

చెన్నూర్: స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఇంటింటా సీపీఐ పోస్టర్‌ను పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్ ఆవిష్కరించారు. మండల కార్యదర్శి నెన్నల సమయ్య, నాయకులు రాజలింగు, తిరుపతి, కిష్టయ్య పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: స్థానిక ఐబీ ఆవరణలో ఇంటింటికీ సీపీఐ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. మేకల దాసు, మండల నాయకులు మేదరి దేవవరం, రమణారెడ్డి, రవి, రాజన్న, సత్తయ్య, బానేశ్, రాజు పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షలు

జైపూర్/భీమారం/మందమర్రిరూరల్/భీమిని: పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జైపూర్ ఏసీపీ నరేందర్ తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని హైస్కూల్, భీమారంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను గురువారం ఏసీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతించొద్దని, విధుల్లో ఉన్నవారు సెల్‌ఫోన్లు తీసుకెళ్లొద్దన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. శ్రీరాంపూర్ సీఐ రాజు, జైపూర్, భీమారం ఎస్సైలు రామకృష్ణ, గట్ల సుధాకర్, ఎంఈవో రాధాకృష్ణమూర్తి ఉన్నారు. అదేవిధంగా మందమర్రిలోని పది పరీక్షా కేంద్రాలను మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి ఎస్సై చంద్రకుమార్‌తో కలిసి సందర్శించారు. భీమిని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు శ్రీరామసేవా సమితి, ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి-లక్ష్మణ్ దంపతులు అరటిపండ్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎస్సై మహేందర్, ఏఎస్సై రాజయ్య పాల్గొన్నారు.



భీమారం: కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ నరేందర్

వీవోఏలకు కనీస వేతనం చెల్లించాలి

బెల్లంపల్లి: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న తమకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని బెల్లంపల్లి మండల ఐకేపీ, వీవోఏల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అశోక్ గౌడ్‌కు వేర్వేరుగా గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వీవోఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, సాధారణ ప్రమాద బీమా రూ.20 లక్షలు కల్పించాలని, జీవో నెంబర్ 58ని సవరించాలన్నారు. సమస్యలు తీర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోశం, మహేశ్, నాయకులు సృజన, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ వైస్‌చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న వీవోఏలు

తాండూర్: మండలంలో వీవోఏల సమ్మె గురువారంతో నాల్గో రోజుకు చేరుకుంది. సిబ్బంది విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. సంఘం మండల అధ్యక్షుడు అలీంఖాన్, కార్యదర్శి స్వరూప, కోశాధికారి కిరణ్‌కుమార్, నాయకులు రజిత వెంకటేశ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట వీవోఏలు బైఠాయించి నిరసన తెలిపారు. వీవోఏలు వెంకటేశ్, గీత, కళావతి, సత్యావతి, జ్యోతి పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనంలో వ్యక్తిగత ప్రచారం

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరించే వాహనంలో 5వ వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ జన్మదినం పురస్కరించుకుని గురువారం వ్యక్తిగత ప్రచారానికి పాల్పడడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ‹చెత్తను బండికి ఇవ్వండమ్మా.. మీ ఇంటి చెత్తను తడి, పొడిగా వేరు చేసి బండికి ఇవ్వండి› అంటూ ప్రచారం చేసేందుకు మైక్‌సెట్లు అమర్చారు. కాని దాన్ని కౌన్సిలర్ జన్మదినం సందర్భంగా ఆయన పేరిట రూపొందించిన పాటను మైక్‌సెట్‌లో వేసి ఆటోలో వాడల్లో తిరిగి 'జై హరికృష్ణ అన్నా..జై జై హరికృష్ణ అన్నా' అంటూ ప్రచారంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్‌ను వివరణ కోరగా, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనికి కారణమైన డ్రైవర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

జైపూర్: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ట్రెయినీ కలెక్టర్ పి.గౌతమి తెలిపారు. మండలంలోని ఇందారం, టేకుమట్ల గ్రామాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలు, కార్యక్రమాలను స్వయంగా సభ్యులతో గురువారం మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ డీపీఎం వేణు, ఏపీఎం రాజ్‌కుమార్, సీసీ దీపక్, స్వర్ణలత, సరిత ఉన్నారు.

నేరాల నియంత్రణకు 'కమ్యూనిటీ కాంటాక్ట్'

వేమనపల్లి/చెన్నూర్‌రూరల్: గ్రామాల్లో నేరాల నియంత్రణ కు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో గురువారం వేమనపల్లి మండలం మామడలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, చెన్నూర్ మండలం లంబడిపల్లిలో పట్టణ సీఐ వాసుదేవరావు మాట్లాడారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే పోలీసులు ఉన్నారన్నారు. సమస్య ఉంటే 100 డయల్‌కు చేయాలని సూచించారు. గ్రామంలో రిజిస్ట్రేషన్ లేని వాహనాలను సీజ్ చేశారు. ఎస్సైలు వెంకట్, సుధాకర్, శ్వేత, సౌజన్య, సర్పంచ్ లక్ష్మీప్రియ పాల్గొన్నారు.

ఎఫ్‌ఎస్‌టీపీ పనుల అడ్డగింత

మంచిర్యాలటౌన్: పట్టణంలోని ఆండాళమ్మ కాలనీలో గల చెత్త డంపింగ్ యార్డు పక్కనే ఎఫ్‌ఎస్‌టీపీ పనులను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించగా, కౌన్సిలర్ బొలిశెట్టి సునీత ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకున్నారు. సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించిన మలాన్ని శుద్ధి చేసేందుకు ఎక్కడ చోటు లేనట్లుగా ఆండాళమ్మ కాలనీలో ఎందుకు కడుతున్నారని ప్రశ్నించారు.

రక్తదానం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని చున్నంబట్టి వాడ లయన్స్ భవన్‌లో గురువారం 30 మంది దాతలు రక్తదానం చేశారు. 5వ వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ పుట్టినరోజు పురస్కరించుకుని వార్డులోని బీఆర్‌ఎస్ నాయకులు రక్తదానం చేసి, రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంకుకు అందించారు. మున్సిపల్ చైర్మన్ రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూమేశ్, 4వ వార్డు కౌన్సిలర్ సుజాత, విజిత్‌రావు, ఖాజామియా పాల్గొన్నారు.